06ATP27_06ATP27.qxd 20-01-2024 PM 11:37 Page 1



## దొమ్మితిమర్రిలో హైటెక్ బస్‌స్టాప్ నిర్మాణం - హెచ్‌వి.వెంకటేష్

పావగడ, జనవరి 20 ప్రభాతవార్త


కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్

తాలూకాలోని కసబా హోబిళి దొమ్మి తిమర్రి గ్రామంలో హై టెక్ బస్ స్టాప్ నిర్మాణం చేపడుతామని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం విరుపసముద్రం, దొమ్మితిమర్రి గ్రామ పంచాయితీలలో నిర్వహించిన జన సంపర్క సభలో పాల్గొని మాట్లాడారు. చిన్న చిన్న సమస్యలను పది రోజుల్లో పరిష్కరించబడతాయని అందుకోసమే జనసంపర్క సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారెంటీ ఉచిత పథకాలు అమలు చేయాలని రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిలలో కమిటీలను నియమిస్తున్నట్లు తెలిపారు. తాలూకాకు వెయ్యి ఇండ్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి సిద్దరామయ్య హామీ ఇచ్చినట్లు తెలిపారు. విరుప సముద్రం పంచాయితీలో ఐదెకరాలు, దొమ్మితి మర్రి గ్రామపంచాయితీలో ఐదు ఎకరాలు ప్రభుత్వ భూమిని గుర్తించామని నిరుపేదలకు ఇంటి స్థలాలను మంజూరు చేసి ఇండ్లను నిరిర్మంచి ఇస్తామని హామీ ఇచ్చారు. తాలూకాలోని రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తమ పిల్లలను విద్యా వంతులను చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వరదరాజు, ఈవో జానకీరామ్, వివిధ తాలూకా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.

## ముగిసిన మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర ముగింపు వేడుకలు

చెన్నేకొత్తపల్లి, జనవరి 20 ప్రభాతవార్త


ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో గెలుపొందిన జటు

మండలంలోని పలు గ్రామాలలో గత కొద్దిరోజులుగా ఆడుదాం ఆంధ్ర వివిధ క్రీడా పోటీలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా, గ్రామ స్థాయిలో నిర్వహించిన ఆ పోటీలలో గెలుపొందిన టీంలను మండల స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ క్రమంలో శనివారం మండల కేంద్రంలోని చెన్నేకొత్తపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర ముగింపు క్రీడా పోటీలను సరదాగా సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా, మండల సాయిలో గెలిచిన టీములకు టీ షర్టు క్రీడా సామాగ్రి కిట్లు పంపిణీ చేశారు. అలాగే మండల స్థాయిలో గెలిచిన ప్రతిటీంకి 2వేలు జెసిఎస్‌కన్వీనర్ మనేరునరసింహులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గోపాల్‌రెడ్డి, ఎంపిడిఓ గంగావతి బాయ్, ఎంపిపి మజ్జిగ అంజలి శ్రీనాథ్, జడ్పిటిసి గోవింద్‌రెడ్డి, వైస్ ఎంపిపిరాములమ్మ చిన్న, మాజీ వైస్ ఎంపిపి గాయత్రి నరసింహారెడ్డి, సర్పంచు రామంజీ, కృష్ణమూర్తి, ఎంపిటిసి వెంకటరెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షుడు కిష్ట, వైఎస్ఆర్‌సిపి నాయకులు నారాయణస్వామి, సుధాకర్‌రెడ్డి, మోడల్ స్కూల్ పిఈటి టీచర్ కొండమ్మ, క్రీడా పోటీలలో గెలిచిన క్రీడాకారులు వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆగని అంగన్‌వాడాల నిరసన

అగళి, జనవరి 20 ప్రభాతవార్త


నిరసన చేస్తున్న అంగన్‌వాడీలు

తమ డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడి ఆయాలు, టీచర్లు గత 39 రోజులుగా వివిధ రపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రోజు సైతం తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఏ రూపంలో నిరసన వ్యక్తం చేసినా తమ సమస్యలను మాత్రం పరిష్కరించ లేదని వారు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ తాళాలను పగలగొట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తమ కోరికలు పరిష్కారం అయ్యేంత వరకు నిరసనలు కొనసాగిస్తామన్నారు. పండుగలనక, సెలవులనక, ఏకదాటిగా 39 రోజులపాటు అంగన్‌వాడీలు తమ ఆవేదనను, నిరసన రూపంలో తెలియజేస్తున్నారు.

## నలుగురిపై తేనెటీగల దాడి ..హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు

- 300 తేనె టీగలు దాడిచేసినట్లు బాధితులు

అగళి, జనవరి 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని నర్సాంబుది పొలాల్లో వద్నమ్మ దేవాలయం సమీపంలో పూల చెట్లలో పూలు కోస్తున్న కూలీలు రైతులపై ఒక్కసారిగా తేనెటీగల గుంపు దాడి చేశాయి. రంగనాథ్, రఘు, సిద్ద గంగమ్మ, లక్ష్మికాంత్‌లపై విక్షణ రహితంగా తేనె టీగలు దాడి చేశాయి. చింత చెట్టుపై నుంచి తేనెటీగలు దాడి చేసినట్లు తెలిపారు. ఇందులో సిద్దగంగమ్మకు ఎక్కువ తేనెటీగలు కుట్టినట్లు తెలిపారు. లక్ష్మికాత్ పరిస్థితి బాగానే ఉన్నాడని, రంగనాథ్, సిద్దగంగమ్మ, రఘుతోపాటు లక్ష్మికాంత్‌కు డాక్టర్‌శివానంద, డాక్టర్ గాయత్రి ఆసుపత్రి సిబ్బంది మొత్తం ప్రథమ చికిత్స ను నిర్వహించారు. తేనెటీగల ముళ్లలను గుచ్చిన వారికి తొలగించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం శిర ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ శివానంద, గాయత్రి సిబ్బంది వైద్యం వల్ల లక్ష్మి కాంత్‌కు ప్రమాదం లేకపోవడంతో ఇంటికి పంపారు. మిగతా ముగ్గరుని శిర ఆసుపత్రికి తరలించారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

రొద్దం, జనవరి 20 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల బిజెపి అధ్యక్షుడు నీరుగంటి వేణుగోపాల్

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర శనివారం రొద్దం మండలం బొక్సంపల్లి, తురకలా పట్నం గ్రామ పంచాయితీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రదాని నరేంద్రమోదీ మన భారతదేశంలో అన్ని రంగాల్లో వికసింపచేసి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందే విధంగా ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలబెట్టాలని ఉద్దేశ్యంతో వికసిత్ సంకల్ప భారత్ యాత్రను ప్రజల ముందుకు తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల నుంచి వచ్చినటువంటి ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలకు ఆ శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నటువంటి పథకాలను తెలియజేసి లబ్దిదారులకు లబ్ది చేకూరే విధంగా ప్రయత్నం చేయాలని రొద్దం మండలం బిజెపి అధ్యక్షులు నీరుగంటి వేణుగోపాల్ కోరారు. అదే విధంగా కార్యక్రమంలో ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన కింద అరు వ్లైన మహిళలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేయడం జరిగింది. లబ్దిదారులకు ఆయుష్మాన్ భారత్ కార్డులను కూడా వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉంటావా బక్సంపల్లి గ్రామ సర్పంచు తురకలాపట్నం గ్రామ సర్పంచు లక్ష్మి, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, ఎస్ఆర్ఈజీఎస్, ఏపిఓ రషీద్, ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ భాగ్యలక్ష్మి, సిఎస్‌డిటి పోతన్న, ఏపిజి బ్యాంకు అధికారి విశ్వనాథ్, ఏఓ ఆనంద్‌నాయక్, ఐసిడిఎస్, సిడిపిఓ శాంత లక్ష్మి, సూపర్ వైజర్ సుజాత, వివిధ శాఖల అధికారులు బిజెపి సీనియర్ నాయకులు గంగాధరప్ప, ఆదిమూర్తి, రామకృష్ణ, రాజు, మనోహర్, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఆశావర్కర్స్, మహిళా సంఘాలు, బక్సంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను గజమలతో సన్మానించి నర్రా కేశన్న

-ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకురాగా దారి పొడవునా బాణాసంచాతో ఘన స్వాగతం

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త


ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్‌ను గజ మాలతో సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్‌ను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాఘువేంద్ర చారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్ నర్రా కేశన్న గజమాలతో ఘనంగా సన్మానించారు. పట్టణంలో శనివారం ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరుకాగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. దారిపోడవునా బాణాసంచా పేల్చుతూ రెండు క్రేన్ల సాయంతో గజమాలతో ఘనంగా సన్మానించి పయ్యావుల నాయకత్వం వర్ధిల్లాలంటూ నర్రా కేశన్న ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు.

## 28న జరిగే రజక మహాసభను జయప్రదం చేయండి

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త


రజక మహాసభ కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఈనెల 28న జిల్లా కేంద్రం అనంతపురం లోని లలిత కళా పరిషత్‌లో జరిగే రజక మహాసభకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి పెద్దఎత్తున రజకులు తరలివచ్చి జయప్రదం చేయాలని రజక సంఘం రాష్ట్ర నాయకులు కంబన్న, జిల్లా నాయకులు నారాయణస్వామి, తాలుకా నాయకులు రాజశేఖర్ తదితరులు పిలుపునిచ్చారు. శనివారం వారు ఉరవకొండలో రజక మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. రజక మహాసభ ద్వారా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, 50 సంవత్సరాలు పైబడిన వృత్తిదారులకు పెన్షన్ మంజూరు చేయాలని, రాజకీయ అవకాశం కల్పించాలని, రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు శుభకర్, నగేష్, రంగన్న, కేసన్న, రామాంజినేయులు, ప్రకాష్, శివన్న, రఘు, అంజయ్య, సురేష్, వీరేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ పట్టణాభివృద్ధికి ప్రత్యేక చొరవ..!

-హైమాక్స్ లైట్ల ప్రారంభోత్సవంలో వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త


హైమాక్స్ లైట్లను స్విచ్ ఆన్‌చేసి ప్రారంభిస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణాభివృద్ధే ధ్యేయంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పనిచేస్తున్నారని వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి రాయంపల్లి రోడ్డు కూడళిలో మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్ల సముదాయాన్ని శనివారం రాత్రి ఆయన సర్పంచ్ మీనుగ లలితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వై. ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రాన్ని అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలబెట్టడానికి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే 5 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, వైసీపీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్, వార్డు సభ్యులు వశికేరి మల్లికార్జు, వేల్పుల వాసుదేవుడు, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీయం జగన్ పర్యటనకు జయప్రదం చేయండి

-విలేఖరుల సమావేశంలో వైసీపీ చేనేత విభాగం

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ చేనేత నాయకులు

ఈనెల 23న ఉరవకొండలో జరిగే సీయం జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు చేనేతలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని వైసీపీ చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ఎర్రిస్వామి, కార్యదర్శి కాసుల ఆంజనేయప్రసాద్, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, టౌన్ బ్యాంకు అధ్యక్షులు చంగల మహేష్ తదితరులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ నేతన్న నేస్తం ద్వారా ఏడాదికి 24వేల రూపాయల ఆర్థిక సాయం అందించి చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకువస్తున్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలుపాల్సిన బాధ్యత చేనేతలపై ఉందన్నారు. ఈ సమావేశంలో చేనేత విభాగం పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి హరి, వార్డు సభ్యుడు వేల్పుల వాసుదేవుడు, నాయకులు నిమ్మల వెంకటరమణ, బీరే శివ, గిద్దలూరు బ్రహ్మయ్య, ఎం.సి.నాగభూషణ, మిడతల చంద్రమౌళి, సాదు కుళ్లాయప్ప, సాదు వెంకటస్వామి, పోసా రామాంజినేయులు, ఆరే రాజశేఖర్, చెంగల చౌడప్ప, సోమా శేఖర్, ఆర్.సి. ప్రసాద్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటాం

-ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు చిప్పగిరి లక్ష్మినారాయణ

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త

ఈనెల23న ఉరవకొండపర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను అడ్డుకుంటామని ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షుడు దురదకుంట తిమ్మరాజు, అధికార ప్రతినిధి అక్కులప్ప, ఉరవకొండ తాలుకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్, రాయంపల్లి వెంకటేష్ తెలిపారు. శనివారం వారు ఉరవకొండలో వారు విలేఖరులతో మాట్లాడారు. సీయం జగన్ మాదిగ జాతికి ఎంతో అన్యాయం చేశారన్నారు. మాదిగ కార్పొరేషన్ తిరిగి పునరుద్ధరించిన తరువాతే ఆయన జిల్లాకు రావాలన్నారు.

## కెజిబివిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ

- నాడు నేడు పనులను ఎస్‌ఓను అడిగి తెలుసుకున్న డిఇఓ

అగళి, జనవరి 20 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా విద్యాధికారి మీనాక్షి శనివారం ఆకస్మికంగా అగళి కెజిబివిని తనిఖీ చేశారు. సెలవు రోజుల్లో వచ్చి విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబుల వివరాలను, విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఎస్ఓ నాగరత్నను అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు ఫేస్-2 కింద జరుగుతున్న పనుల వివరాలను, వాటికి పెట్టిన ఖర్చును ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. నాడునేడు కింద భవన నిర్మాణంతోపాటు ప్రహారీ గోడ నిర్మాణానికి కోటి 4 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అందులో దాదాపు 25 లక్షల వరకు పూర్తి అయిన పనులకు బిల్లులు చెల్లించినట్లు డిఇఓకు తెలిపారు. డిఇఓ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు ట్యాబులను సద్వినియోగం చేసుకోవడంతోపాటు నాడు నేడు పనులను సత్వరమే పూర్తి చేయించాలని ఆదేశించారు. వీరి వెంట ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు ఉన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

గుంతకల్లు టౌన్, జనవరి 20 ప్రభాతవార్త


ఆసుపత్రిలో రాజేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

మండలంలోని మల్లేనిపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్‌జిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి శనివారం 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేసి మానవత్వం చాటుకున్నారు. రాజేష్‌కు తలలో బ్లడ్ క్లాట్ కావడంతో కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం ప్రస్తుతం హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. దీంతో ఎమ్మెల్యే ఎల్‌ఓసి ద్వారా ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల చెక్కును కుటుంబసభ్యులకు అందచేశారు. ఎమ్మెల్యే స్వయంగా ఆసుపత్రికి వెళ్లి రాజేష్‌ను పరామర్శించి కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు.

## మట్కా నిర్వహకుల అరెస్టు

- దాదాపు లక్ష రూపాయల నగదు స్వాధీనం


గుడిబండ, జనవరి 20 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ ముని ప్రతాప్

మండలంలో మట్కా జూదం నిర్వహిస్తున్న ఇద్దరు నిర్వాహకులను గుడిబండ సబ్ ఇన్స్‌పెక్టర్ ముని ప్రతాప్ అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాకు అందిన కచ్చితమైన సమాచారంతో మండల పరిధిలోని చిగతుర్పి గ్రామానికి సమీపంలో ఇద్దరు వ్యక్తులు ప్రజలకు మాయమాటలు చెప్పి, ఆశ చూపి ప్రజల నుండి మోసము చేసి ప్రజలతో మట్కా జూదమును ఆడించి, మట్కా నంబర్లు రాస్తూ డబ్బులు వసూలు చేసుకుంటూ ఉండగా వారిపై దాడులు చేసి, ఇద్దరిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 1,02, 400 నగదు, మట్కా పట్టీలు, 2 బ్లూ పెన్నులు ఒక మొబైల్‌ఫోన్‌ను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మండలంలో ఎవరైనా ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

గుంతకల్లు టౌన్, జనవరి 20 ప్రభాతవార్త



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కరస్పాండెంట్ కెసి హరి

స్థానిక శంకరానంద గిరిస్వామి డిగ్రీ కళాశాలలో పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం కోలాహలంగా సాగింది. కళాశాల స్థాపించిన 1984 నుండి 2023 వరకు చదువుకున్న విద్యార్థులు శనివారం ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కరస్పాండెంట్ కెసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 1984 నుండి నేటి వరకు వేలాది మంది విద్యార్థులను అందించిన ఘనత కళాశాలకు దక్కుతుందన్నారు. అంచలంచెలుగా అభివృద్ధి చెంది జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు కళాశాలకు వుందన్నారు. కళాశాల మరింత అభివృద్ధి చెందడానికి విద్యార్థులు సూచనలు, ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో కళాశాల పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తపాలశాఖ ఆర్ఎంఎస్ సూపరింటెంటెండ్ హరికృష్ణ, ప్రసాద్, అసిస్టెంట్ ఆఫీసర్ విజయశేఖర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటానమిక్ ఎనర్జీ హైదరాబాద్ స్టేట్‌బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ బి.భాస్కర్‌నాయక్, వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులతో పాటు రిటైర్డ్ ప్రిన్సిపాల్ బాలయ్య, డాక్టర్ రామకృష్ణనాయుడు, అసోసియేషన్ కార్యదర్శి ఖాజావలి, అధ్యాపకులు బసెట్టి శ్రీకృష్ణయ్య, డాక్టర్ చంద్రశేఖర్, వెంకటరమణ, పాల్గొన్నారు.

## సిఎం సభను విజయవంతం చేయండి - ఎంపిపి

విడపనకల్లు, జనవరి 20 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కరణం పుష్పవతి


ఉరవకొండ వేదికగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 23వతేదీన మంగళవారం ఉరవకొండకు రానున్నారు. వైఎస్ఆర్ ఆసరా పథకం కింద డ్వాక్రా రుణాల మాఫీకి సంబంధించి నాల్గవ విడత సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించనున్నారు. వైఎస్ఆర్ ఆసరా పథకంతో పాటు బహిరంగసభను విజయవంతం చేయాలని ఎంపిపి కరణం పుష్పవతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే వెన్నెముకన్నారు. కార్యకర్తలకు అండగా వుంటామని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేవిధంగా చూడాలన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదర్శ సిఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను మహిళలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వాలంటీర్లు, ప్రజలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, ఎంఎల్‌ఓ కుళ్లాయిస్వామి, దేశాయిసిద్ధార్థ, మాలాపురం రామాంజినేయులు, ఎంపిటిసి తిమ్మరాజు, సచివాలయం కన్వీనర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.సి.వర్గాల అంతర్గత రిజర్వేషన్ జారీకి కేంద్రానికి సిఫారసు....

- కాంగ్రెస్ ప్రభుత్వపు నిర్ణయం ఖండనీయం - హెచ్.హనుమంతప్ప ఆరోపణ

బళ్లారి, జనవరి20, ప్రభాతవార్త;

ఎస్.సి.వర్గాల జాబితాలోని ఉప కులాల అంతర్గత రిజర్వేషన్ జారీ విషయమై సిద్ధరామయ్య నేతృత్వంలోని ప్రభుత్వ మంత్రివర్గ సభలో తీసుకున్న నిర్ణయాన్ని మాదిగ సమాజం ఖండిస్తున్నదని రాష్ట్ర సఫాయికర్మాచారి అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షుడు హెచ్.హనుమంతప్ప ఆరోపించారు. నగరంలో శనివారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన దళితుల్ని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని చివరికి పంగనామాలు పెట్టిన కాంగ్రెస్ కపట నాటకం ఈ నిర్ణయంతో బహిరంగమయ్యిందని, ఎన్నికల ప్రణాళికలో చెప్పి తానే వేలం వేసుకొని నగ్నంగా నిలబడిన పరిస్థితి కాంగ్రెస్‌దేనని ఎద్దేవా చేశారు. మాదిగ సమాజానికి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించిన ఆయన, 15 శాతం రిజర్వేషన్‌ను వర్గీకరించిన సదాశివ కమీషన్ నివేదికను కేంద్రానికి సిఫారసు చేయడం పట్ల ఏమీ చేయని సిద్ధరామయ్య ప్రభుత్వం ఇప్పుడు చేతులు ముడుచుకొని కూర్చొన్నదని తెలిపారు. తన అసహాయకత్వాన్ని కప్పి పుచ్చుకునేందుకు మాదిగ సమాజం ద్రోహిగా కాంగ్రెస్ ఇప్పుడు 2008 ఉషామహా నివేదిక తెలిపినట్టుగా రాజ్యాంగంలోని 341 కాలంను సవరణ చేయాల్సి ఉంది. దీనికి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు లేఖ రాస్తున్నట్లు తెలిపింది. ఇది కపటనాటకం కాగా ఏమిటని ప్రశ్నించారు. 2020 ఆగస్టు 17న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అరుణ్‌మిశ్రా నేతృత్వంలోని పంచపీఠం రిజర్వేషన్ వర్గీకరణ విషయంలో ఆర్టికల్ 341 సవరణ అవసరంలేదని స్పష్టం చేసింది. ఈ చారిత్రాత్మక తీర్పు ఏడుగురి సభ్యుల పీఠం ఎదుట విచారణకు రాగా, స్వతహా న్యాయవాదిగా పనిచేసిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇలాంటి నిర్ణయం తీసుకోవడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. కాంగ్రెస్ మంత్రివర్గ సభ నిర్ణయాన్ని మాదిగ సమాజం నాయకులైన తాము ముక్తకంఠంతో ధిక్కరించడంతోపాటు తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. దీనిపై పోరాటానికి సన్నద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సందర్భంలో మాదిగ సమాజం నాయకులు ఈశ్వరప్ప, మేకల వీరేష్, రాజేష్, శంకర్, నరసప్ప, సోమశేఖర్, అరుణాచలం, మహదేవ్, ఆర్.శంకర్ తదితరులు పాల్గొన్నారు.


పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న రాష్ట్ర సఫాయికర్మాచారి అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షుడు హెచ్.హనుమంతప్ప

## రహదారి భద్రతా నియమాలు పాటించాలి

- జిల్లా ప్రజారవాణ అధికారి మధుసూధన్

పుట్టపర్తిరూరల్, జనవరి 20, ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రజారవాణ అధికారి మధుసూధన్

ఆర్‌టిసిలో పని చేస్తున్న డ్రైవర్లు రహదారి భద్రత నియమాలు పాటించి సురక్షితమైన ప్రయాణం చేయాలని జిల్లా ప్రజా రవాణ అధికారి మధుసూధన్ పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో జిల్లా డిపో మేనేజర్లు, ట్రాఫిక్ గ్యారేజీ సంబంధిత అధికారులతో సమక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా డిపోలలో పని చేస్తున్న సిబ్బందికి రావాల్సిన అలవెన్స్‌లు వార్షిక ఇంక్రిమెంట్లు, ఎఎఎస్, ఇంక్రిమెంట్‌లు, గ్రాడ్యుటీ చెల్లింపుల గురించి డిపోల వారీగా ఆయన సమీక్షించారు. జిల్లాలో అర్హులైన 1382 ఉద్యోగులకు గాను 1300 ఉద్యోగులకు వార్షిక ఇంక్రిమెంట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులై 804 మంది ఉద్యోగులకు బకాయిలు సకాలంలో చెల్లించడం జరిగిందన్నారు. రోడ్డు భద్రతా మాస ఉత్సవాల సందర్భంగా రహదారి నియమాలు పాటిస్తూ అప్రమత్తంగా డ్రైవిగ్ చేయడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చని, ప్రత్యేకంగా డ్రైవర్లు తగినజాగ్రత్తలు తీసుకొని బస్సులు నడపాలని ఆయన సూచించారు. జిల్లాలోని అన్ని డిపోలయందు రోడ్డు భద్రత మాస ఉత్సవాలను నిర్వహించి తగిన అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.

## సామకోటి ఆధ్వర్యంలో 'బాబుష్యూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ'

బుక్కపట్నంరూరల్, జనవరి 20, ప్రభాతవార్త


కరపత్రాలు పంపిణీ చేస్తున్న సామకోటి ఆదినారాయణ, తెదేపా నాయకులు

మండల కేంద్రమైన బుక్కపట్నంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో బాబూష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక హంద్రీనివా కాలువ ద్వాఅర సాగునీరు, త్రాగునీటి సమస్యను తీరుస్తామని, నారాలోకేష్ హామీ ఇచ్చారన్నారు. జగన్ అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో కష్టాలు మొదలయ్యాయని, కరెంటు కోతలు లేని చోటు లేదని, కరెంటు చార్జీలు తొమ్మిదిసార్లు విపరీతంగా పెంచారని, మూడుసార్లు ఆర్‌టిసి బస్సు చార్జీలు పెంచారని, ఇంటిపన్నుతో పాటు చెత్తపన్ను కూడా వసూలు చేశారని, పెట్రోల్ డీజల్ ధరలు మోయలేని భారాలు మోపుతోందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టోపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేంకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ నాగరాజు, సామకోటి ఈశ్వరయ్య, వెంకటేష్, నారాయణస్వామి, రమణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయహో బిసి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

కొత్తచెరువు,జనవరి 20, ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఆదివారం ఉదయం 09:00 గంటల నుండి ప్రారంభమయ్యే జయహో బిసి బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని తెదేపా కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ బైక్ ర్యాలీ మండలంలోని నారేపల్లి నుండి ప్రారంభమై మైలసముద్రం, కేశాపురం, కొడపగానిపల్లి, మైలేపల్లి, లింగారెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి, ఇరగంపల్లి, తలమర్ల,మరకుంటపల్లి, పోతులకుంట, అప్పలవాండ్లపల్లి, బైరాపురం క్రాస్, లోచర్ల గ్రామం మీదుగా శ్రీవిద్య ఫంక్షన్ హాలు వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం అక్కడి కళాశాలలో ఏర్పాటు చేసిన జయహో బిసి సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో చనిపోయాక కూడా కష్టాలు తప్పడం లేదు

తాడిమర్రి, జనవరి 20 ప్రభాతవార్త


పరిటాల శ్రీరామ్‌కి గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

వైసీపీ ప్రభుత్వంలో వ్యక్తులు చనిపోయాక వారిని దహన సంస్కారాలు చేయడానికి కూడా కష్టాలు తప్పడం లేదని ధర్మవరం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పరిటాల శ్రీరామ్ అన్నారు. బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం మరువపల్లి, శివంపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మరువపల్లి గ్రామానికి చేరుకోగానే మాజీ డీలర్ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో గజమాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి తమప్రభుత్వం వచ్చిన తర్వాత మీ కష్టాలను తొలగిస్తానని, ప్రతి పంచాయితీ కేంద్రంలో స్మశాన వాటికలు నిర్మించి తగిన సదుపాయాలను కల్పిస్తానన్నారు. అలాగే గ్రామంలో సీసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తానని, మౌలిక సదుపాయాల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. అనంతరం శివంపల్లి గ్రామానికి చేరుకున్న అతనికి ఘన స్వాగతం పలికారు. ఏ ఇంటి ఏ పథకం వస్తోంది, దాని వల్ల ఎందరికి లబ్ది చేకూరుతుందని వివరించే ప్రయత్నం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే రైతులకు పెట్టుబడిసాయం 20వేలు, మహిళలకు ఉచిత బస్సు, సంవత్సరానికి మూడు ఉచిత సిలెండర్లు, ప్రతి నెల 1500 ఆర్థిక సాయం అమ్మకు వందనం తదితర పథకాలను వివరించి తప్పనిసరిగా సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని అధికారంఓలకి తీసుకురావాలని తద్వారా మీకున్న సమస్యలనుపరిష్కరించుకోవడానికి వేదిక అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కూచి రాము, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష, బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు, మాజీ ఎంపిపి కొనెదెల రాజశేఖర్, మరువపల్లి మాజీ స్టోర్ డీలర్ లక్ష్మినారాయణ, నిడిగల్లు సర్పంచు గో నుగుంట్ల భూషన్, శివంపల్లి హరినాథ్, రవీంద్రారెడ్డి, రంగయ్య, దుర్గా, గణేష్, వీరబ్రహ్మం మల్లికార్జున, నగేష్, బండారు వెంకటేష్, బండారు చిన్న వెంకటేష్, బదిరి, పలు గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**యాడికి, జనవరి 20 ప్రభాతవార్త**

మండలంలోని నగరూరు గ్రామంలో శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విద్యుత్‌సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. నగరూరు, పుప్పాల, తదితర గ్రామాల రైతులు తరుచూ లో ఓల్టేజితో విద్యుత్ మోటర్లు ఆడక, పంటలకు ఆరుతడి మాత్రమే ఇస్తుండడంతో ఈ సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నగరూరు గ్రామంలోనే విద్యుత్ సబ్‌స్టేషన్‌ను అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేయించారు. సబ్‌స్టేషన్ ఏర్పాటు కొరకు మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి తండ్రి టీచర్ నాగిరెడ్డి జ్ఞాపకార్థం తన కుటుంబం పొలంలోనే 1.5 ఎకరాల పొలంను సబ్‌స్టేషన్ ఏర్పాటు కొరకు ఉచితంగా అందచేశారు. దీంతో అధికారులు త్వరితగతిన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించారు. దీంతో అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల నగరూరు, భోగాలకట్ట, వెంగన్నపల్లి, పుప్పాల, తూట్రాళ్లపల్లి, రావులుడికి గ్రామాలకు విద్యుత్ సమస్య తీరుతుందని విద్యుత్ ఏఇ రాజారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ రాజశేఖర్, ఏడి రఘు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాల రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, సర్పంచు రుక్మాంగదరెడ్డి, ఉపేంద్రగౌడ్, రషీద్, నాగేష్, తూట్రాళ్లపల్లి సర్పంచు సంజీవరాయుడు పాల్గొన్నారు.

## యువచైతన్యయాత్రకు అడుగడుగునా జననీరాజనం



జె.సి ప్రభాకర్‌రెడ్డికి తిలకం దిద్దుతున్న మహిళ

**పెద్దవడుగూరు, జనవరి 20 ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పెద్దవడుగూరు మండలంలో చేపడుతున్న యువచైతన్యరథయాత్రకు అడుగడుగునా జననీరాజనం పడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం నాల్గవ రోజు మండలంలోని చిన్నవడుగూరు, చిట్టూరు గ్రామాల్లో కొనసాగింది. ఆయా గ్రామాల్లో టిడిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, ప్రజలు, మహిళలు ఆయనపై పూలవర్షం కురిపిస్తూ, మంగళహారతులు పడుతూ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. గ్రామాల్లోని ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయన స్పందిస్తూ మన ప్రభుత్వం రాగానే సమస్యలన్నింటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. యువచైతన్యయాత్రలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు మహిళలు చిందులు వేయడం అందరిలో జోష్ నింపింది. ఈ కార్యక్రమంలో మండల తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో అగ్నిప్రమాదం

### - ఫైర్ సిబ్బంది అప్రమత్తతో తప్పిన పెనుప్రమాదం

**తాడిపత్రిఅర్బన్ జనవరి 20 ప్రభాతవార్త**



గ్యాస్ సిలిండర్ నుండి వెలువడుతున్న మంటలు అర్పుతున్న దృశ్యం

పట్టణంలోని కృష్ణాపురం 7వరోడ్డులోని ఓ ఇంటిలో గ్యాస్ లీకు కావడంలో మంటలు చెలరేగాయి. దీంతో వారు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో ఫైర్ ఎస్ఐ మోహన్‌బాబు, ఫైర్‌సిబ్బంది శివప్రసాద్, రామయ్య, రమేష్, షరీఫ్‌లు హుటావుటిన అక్కడికి చేరుకుని మంటలు ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. ఈ సంఘటనలో ఇరువురికి గాయాలయ్యాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఫైర్ స్టేషన్ సిబ్బంది సాహసానికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఫైర్ ఎస్ఐ ప్రజలను పిలిచి సిలిండర్ నుండి మంటలు వ్యాపించినప్పుడు ఎలా ఆర్పాలి అన్న వాటిపై పలు జాగ్రత్తలను వివరించారు.

## గడపగడపకు అయోధ్యశ్రీరాముని అక్షింతలు



శ్రీరాముని అక్షింతలను పంచుతున్న దృశ్యం

**పుట్లూరు, జనవరి 20 ప్రభాతవార్త**

మండలంలోని ఓబులాపురం, కడవకల్లు గ్రామాల్లో బిజెపి కార్యకర్తలు, హిందూ ధర్మరక్షసమితి కార్యకర్తల ఆధ్వర్యంలో అయోధ్యశ్రీరాముని అక్షింతలను శనివారం పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు రాగేని రామాంజియాదవ్ మాట్లాడుతూ అయోధ్యరామమందిరం నిర్మాణం అనేది హిందువుల చిరకాల స్వప్నమని ఈ నిర్మాణం 500 సంవత్సరాల పోరాట ఫలితమే ఈ నెల 22వతేదీన అయోధ్యశ్రీరాముని విగ్రహప్రతిష్ఠ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యదర్శి గోపాల్, హిందూ నాయకులు పామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఓబులాపురం శ్రీనయాదవ్, గణేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 23న జోనల్ స్థాయి కిసాన్ మేళ

**కదిరి, జనవరి 20 ప్రభాతవార్త**

ఈ నెల 23న రేకుల కుంట వ్యవసాయ పరిశోధన స్థానంలో ప్రతి కూల వాతావరణ పరిస్థితులకు అనువైన పంటల యాజమాన్యము, అత్యల్ప వర్షపాత మండలానికి కిసాన్ మేళా జోనల్‌స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కదిరి వ్యవసాయ పరిశోధన ప్రధాన శాస్త్ర వేత్త, అధిపతి ఇ.సంపత్‌కుమార్‌లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కిసాన్ మేళలో భారతీయ నూనెగింజల సంస్థ హైదరాబాద్, వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్ర వేత్తలు పాల్గొటారన్నారు. వ్యవసాయంలో అధునాథన సాంకేతికతో కూడిన రోబోకో డ్రోంచ్, వ్యవసాయ యాంత్రీకరణ, ప్రభుత్వ, ప్రైవేట్ విత్తన పురుగులు, ఎరువులు టిష్యూ కల్చర్ మొక్కలు, జీవన ఎరువుల కంపెనీల స్టాల్స్‌ను ప్రదర్శిస్తారని కావున జోనల్ స్థాయి కిసాన్ మేళా కార్యక్రమంలో రైతు సోదరులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులు

**యాడికి, జనవరి 20 ప్రభాతవార్త**



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

మండలంలోని నగరూరు గ్రామంలో శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శ్రీసాయి బాబా ఆలయ నవీంపంలో సిమెంట్ రోడ్డు, నిర్మించిన డ్రైనేజి కాలువను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉపాధి హామి నిధుల నుండి దాదాపు 25 లక్షలతో ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు గ్రామ పంచాయతీ సర్పంచు రుక్మాంగదరెడ్డి, కార్యదర్శి వసుంధర తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాల రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, తలారి నాగేష్, రషీద్ పాల్గొన్నారు.

## కులగణన సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ



సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఓ వీర్రాజు

**యల్లనూరు, జనవరి 20 ప్రభాతవార్త**

మండలంలో జరుగుతున్న కులగణన సర్వేను శనివారం ఎంపిడిఓ వీర్రాజు పరిశీలించారు. ఇందులో భాగంగా మండలంలోని పెద్దమల్లేపల్లి, 85 నిట్టూరు, మేడికుర్తి, వేములపల్లి గ్రామాల్లో జరుగుతున్న కులగణన సర్వేను ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా కులగణనకు సంబంధించి యాప్ సర్వర్ సమస్యగా వుందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై జిల్లా టెక్నికల్ టీంకు తెలియచేశారు. ఇందులో భాగంగా మండలంలోని బుక్కాపురం, వాసాపురం, అచ్యుతాపురం, తిరుమలాపురం గ్రామాల్లో నిర్వహించిన కులగణన సర్వేను ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు పరిశీలించారు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి

### - ద్విసభ్య కమిటీ సభ్యులు, ఆలం, ముంటిమడుగు



నరికివేసిన అరటిగెలలను పరిశీలిస్తున్న తేదేపా నాయకులు

**పుట్లూరు, జనవరి 20 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆర్థిక మూలాలు దెబ్బతీసేవిధంగా వారు ఆరుకాలం కష్టించి పండించిన అరటి గెలలను నరికివేయడం పిరికిపంద చర్యని తెలుగుదేశం పార్టీ ద్విసభ్యకమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని కుమ్మనమల గ్రామంలో తేదేపా కార్యకర్త ఓబన్నకు చెందిన 750 అరటిగెలలను గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు. విషయం తెలుసుకున్న ద్విసభ్య కమిటీ సభ్యులు బాధితున్ని పరామర్శించి తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న దుండగులను పోలీసులు కఠినంగా శిక్షించాలన్నారు. గతంలో అరకటవేముల గ్రామంలో రామాంజినేయచౌదరికి చెందిన అరటిగెలలను నరికివేసిన ఘటన మరువకముందే మళీ ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి ఈ సంఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుదర్శన్‌నాయుడు, రామలింగారెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, లక్షుమయ్య, కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ భక్తమండలి ఆధ్వర్యంలో నగరసంకీర్తన




ర్యాలీలో పాల్గొన్న బిజెపి, విహెచ్‌పి నాయకులు, భక్తులు

**తాడిపత్రిఅర్బన్, జనవరి 20 ప్రభాతవార్త**

అయోధ్యలో శ్రీబాలరాముని విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని తాడిపత్రి పట్టణంలో శనివారం జైశ్రీరామ్ భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్స వాల్లో భాగంగా నగరసంకీర్తన కార్య క్రమం అట్టహాసంగా జరిగింది. ఉదయం తాడిపత్రి పట్టణంలోని శ్రీవాల్మీకి మహర్షి విగ్రహం నుండి పోలీసుస్టేషన్ మీదుగా అశోక్‌పిల్లర్ సర్కిల్, శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహం మీదుగా మెయిన్‌బజార్ గుండా గాంధీ కట్ట వరకు పుర ప్రముఖులు, భక్త బృందాలు, విద్యార్థినీ, విద్యార్థులు హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ నగరసంకీర్తన చేశారు. దీంతో పట్టణ వీధులు జైశ్రీరామ్ నామస్మరణతో మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు అంకాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు ఆంజనేయులు, శింగరి లక్ష్మినారాయణ, పోతుల గంగాధర్‌యాదవ్, లక్ష్మినారాయణ, గణేష్, రామాంజినేయులు, రాధాకృష్ణ, మహేష్‌స్వామి, పెద్దఎత్తున భక్తులు, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశివకృష్ణసాయి వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జనవరి 20 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీనివాసపురంలో వున్న శ్రీశివకృష్ణసాయి వృద్ధాశ్రమంలో శనివారం ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చిన్నారి భవితరాయల్ పుట్టినరోజును పురస్కరించుకుని కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వృద్ధులు చిన్నారి భవితరాయల్‌ను ఆశీర్వదిస్తూ కుటుంబసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి సేవా ట్రస్ట్ సభ్యులు హుస్సేన్‌బాష, బాబువలి, చిన్నారి కుటుంబసభ్యులు కుళ్లాయప్ప, చంద్రశేఖర్, లక్ష్మి, ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.

## ఇర్షాద్ సేవలు అభినందనీయం



బహుమతిని అందచేస్తున్న పల్లె

**ఓబుళదేవరచెరువు, జనవరి 20, ప్రభాతవార్త**

సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఉత్సాహపరుస్తూ పార్టీ అభివృద్ధికి తన వంతు సేవలను అందిసిస్తున్న మైనార్టీ కార్యదర్శి ఇర్షాద్ చేస్తున్న సేవలు అభినందనీయమని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తెలియచేశారు. ఓడీచెరువు మండలానికి చెందిన ఇర్షాద్ సేవలను గుర్తిస్తూ పార్టీ కేంద్ర కారా యలయం నుండి పంపిన ప్రశంశా పత్రంతో పాటు పార్టీ సింబల్‌తో కూడిన జెండాను బహుమతిగా శనివారం పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో అందచేసి సత్కరించారు. ఇర్షాద్‌ను ఆదర్శంగా తీసుకుని యువత పార్టీ అభివృద్ధికి సైనికుల్లా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పల్లె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, ఐ టిడిపి షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్వాడీలు

**ఓబుళదేవరచెరువు, జనవరి 20, ప్రభాతవార్త**

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ శనివారం మండలంలోని మహమ్మదాబాద్ క్రాస్ లోని సిడిపిఓ ప్రాజెక్టు ముందు అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ....గత 40 రోజులుగా అంగన్‌వాడీలు సమస్యల పరిష్కారానికి రోడ్డెక్కి నిరసనలు చేస్తుంటే ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. ధరలు విపరీతంగా పెరిగిపోయి కుటుంబ పోషణ భారంగా మారిందని ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచమంటే ఎస్మా చట్టం ప్రయోగించి సమ్మెపై ఉక్కుపాదం మోపుతోందన్నారు. ప్రభుత్వం తమ సమస్యల పరిష్కరించేంత వరకూ పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీరాములు, కుళ్లాయప్ప, అంగన్వాడీలు రంగమ్మ, మణిమాల, జయమ్మ, కిష్టమ్మ, వరలక్ష్మి, అరుణమ్మ, అనసూయ, సుకన్య, సుజాత పాల్గొన్నారు.

## ఆప్ కి అవాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ముస్లిం మైనార్టీలు

**ఓబుళదేవరచెరువు, జనవరి 20, ప్రభాతవార్త**

ఆప్ కి అవాజ్ నూతన సంవత్సరం 2024 క్యాలెండర్లను ఆ కమిటీ సభ్యులు షక్ మున్నా ఆవిష్కరించారు. మండల కేంద్రంలో మున్నా ఇంటి వద్ద శనివారం స్థానిక ముస్లిం మైనార్టీ సోదరులు, ఇమామ్, మౌజన్‌లు ఆప్ కి అవాజ్ ఉర్దూ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ.... ముస్లిం మైనార్టీల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే లక్ష్యంగా ఆప్ కి అవాజ్ కమిటీ పనిచేస్తుందున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షబ్బీర్, జామియా మసీదు ఆఫీజ్ అల్లాబకష్, యువసైన్యం లడ్డూ బాబ్జాన్, షర్ఫుద్దీన్, మహమ్మద్ అలీ, మహబూబ్ పీరా, గౌస్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయి అరెస్ట్

**ముదిగుబ్బ, జనవరి 20 ప్రభాతవార్త**



అరెస్ట్ చూపుతున్న సిఐ యతేంద్ర

మండలంలోని దొరిగిళ్ల సమీపంలో ఘాట్‌రోడ్డు నుండి టిఎన్ పాళ్యం వెళ్లే రహదారిలో రెండు రోజుల క్రితం లక్ష్మీదేవి అనే మహిళను హత్యకు గురైందని ముదిగుబ్బ సిఐ యతేంద్ర తెలిపారు. ఈ హత్య కేసులో చెరుకూరి ఆదినారాయణ గత కొన్ని రోజులుగా లక్ష్మీదేవితో అక్రమ సంబంధం కొనసాగించేవాడని లక్ష్మీదేవి చీటీలు నడిపేదని ఈ నేపథ్యంలో చెరుకూరి ఆదినారాయణ వివాహేతర సంబంధం వుండడంతో 5 లక్షల డబ్బును ఆమెకు ఇచ్చాడన్నారు. అయితే లక్ష్మీదేవి అనే మహిళ మరో వ్యక్తితో సన్నిహితంగా వుండడంతో అది నచ్చని ఆదినారాయణ ఈ నెల 16వతేదీన లక్ష్మీదేవికి మాయమాటలు చెప్పి అనంతపురం నుండి ఆమె స్కూటర్‌లోనే ముదిగుబ్బ మండలం దొరిగిళ్ల ఘాట్‌రోడ్డులోకి తీసుకెళ్లి ఆమెకు మద్యం తాగించి మద్యం మత్తులో వున్న లక్ష్మీదేవి మెడకు ఆమె చీరతో గట్టిగా బిగించి హత్య చేయడం జరిగిందన్నారు. అక్కడి నుండి లక్ష్మీదేవి కనిపించకుండా పోవడంతో ఆమె కుమార్తె నందినికి అనుమానం వచ్చి ఆదినారాయణకు ఫోన్ చేసి అడుగగా లక్ష్మీదేవిని నేనే చంపానని తెలపడంతో పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. శనివారం ముద్దాయి ఆదినారాయణను ముదిగుబ్బ మండలం రాళ్ల అనంతపురం క్రాస్‌లో అరెస్ట్ చేసి అతని నుండి స్కూటర్‌ను స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్‌కు ఆదేశించినట్లు సిఐ తెలిపారు.

## ఏడవ తరగతి విద్యార్థి ఆత్మహత్య

**ఆత్మకూరు జనవరి 20 ప్రభాతవార్త**



ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి

పాఠశాలకు వెళ్లాలని తల్లిదండ్రులు సూచించగా మనస్తాపం చెందిన ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని వేపచెర్ల తాండా గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు వేపచెర్ల తాండాకు చెందిన గొవిందనాయక్ కుమారుడు జగన్మోహన్‌నాయక్ (13) అనంతపురంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి పండుగ సెలవులకు ఇంటికి వచ్చాడని, సెలవులు ముగియడంతో పాఠశాలకు వెళ్లాలని తల్లిదండ్రులు సూచించారు. స్కూల్‌కు వెళ్లడం ఇష్టంలేని జగన్మోహన్ నాయక్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడాడని తెలిపారు. మృతుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు.

## మసీదు నిర్మాణానికి లక్ష విరాళం

**కదిరి, జనవరి 20 ప్రభాతవార్త**



విరాళం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ పరికి నజిమున్నీసా సాధిక్

కదిరి మున్సిపాలిటీ పరిధిలోని మసీదు నిర్మాణానికి వైసీపీ సమన్వయ కర్త మగ్బుల్ అహ్మద్ రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. విరాళ నగదును మున్సిపల్ చైర్మన్ పరికి నజిమున్నీసా సాధిక్ చేతులు మీదుగా మసీదు పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు షాము, రవి, మత పెద్దలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈడి హామీ



సమస్యలు వివరిస్తున్న ప్రధాన కార్యదర్శి వైవి.శ్రీనివాసరావు

**కదిరి టౌన్, జనవరి 20 ప్రభాతవార్త**

ఆర్టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈడి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆర్టిసి ఉద్యోగుల సమస్యలపై నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టివి.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసులుతో ఈడిలు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు బ్రహ్మానందరెడ్డి, కోటేశ్వరరావులు ప్రధాన కార్యాలయంలో జరిగిన చర్చలు సఫలం అయ్యాయి. ఈ మేరకు ఆర్టిసి ఉద్యోగులు పదవీ విరమణ అయినప్పుడు వైద్య సౌకర్యంపునరుద్ధరిస్తామని, స్పెషల్ సర్వీసులు పంపినప్పుడు నిర్బంద సెలవులు వేయబడవని జీతంతోపాటు సెలవులు ఇస్తామని విశ్రాంతి గదులను ఏర్పాటు చేస్తామని, 3873 మంది డ్రైవర్లను నియమిస్తామని, మెడికల్‌బోర్డు ద్వారా అన్‌ఫిట్ కాబడిన డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉద్యోగం ఇస్తామని, డ్రైవర్లను వేదించకుండా క్రమ శిక్షణ చర్యలు లేకుండా కేసులను పరిష్కరిస్తామని, అంగీకరించిన మేరకు ఇంటి అద్దె బకాయిలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ నాయక్, శివారెడ్డి, రాజేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## 40వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల నిరసన



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడివర్కర్లు

**పుట్లూరు, జనవరి 20 ప్రభాతవార్త**

అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపడు తున్న సమ్మె శనివారం 40వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మి క సంఘం జిల్లా అధ్యక్షులు సూరి మాట్లాడుతూ అంగన్‌వాడివర్కర్లు, హెల్పర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించేవరకు తాము కూడా దీక్షలో పాల్గొంటా మన్నారు. వీరికి మద్దతుగా ఏపి రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటచౌదరి, వ్యవ సాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పెద్దయ్య, కార్యదర్శి భాస్కర్ రెడ్డిలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ మండల అధ్యక్షు రాలు జయలలిత, శశికళ, అనంతలక్ష్మి, లక్ష్మీకాంత, శివపార్వతి, కృష్ణవేణి, రమాదేవి, గాయత్రి, సుశీల, అంగన్‌వాడిటీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## అనంతపురం టికెట్‌ను ముస్లింలకు కేటాయించండి



ఎంఎ షరీఫ్‌కు వినతి అందజేస్తున్న మైనార్టీ సంఘాల నేతలు

**అనంతపురం కల్చరల్, జనవరి 20 ప్రభాతవార్త**

ముస్లిం మైనార్టీలు అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లోమైనార్టీలకే పార్టీ టికెట్లుకేటాయించాలని 8 ముస్లిం సంఘాల నాయకులు శాసనమండలి మాజీ చైర్మన్, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్‌ను కోరారు. ఈ మేరకు అనంతపురం నగరానికి వచ్చిన షరీఫ్‌ను పలు మైనార్టీ సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలను మైనార్టీ సంఘాల నాయకులు షరీఫ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఒక ఎంపితోపాటు రెండు ఎమ్మెల్యే స్థానాలను మైనార్టీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అందులోనూ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 70వేల మందికి పైగా ముస్లింలు ఓటర్లుగా ఉన్నారన్నారు. మీరు అందించిన వినతిపత్రాన్ని చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని షరీఫ్ పిలుపునిచ్చారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

**నల్లచెరువు, జనవరి 20, ప్రభాతవార్త**



ఉరివేసుకొని మృతి చెందిన లోకేష్

మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లికి చెందిన ఎల్లప్ప, పాపులమ్మ దంపతుల చిన్న కుమారుడు లోకేష్(21) తమ నివాసంలో అర్ధరాత్రి సమయంలో ఉరివేసుకొని మృతి చెందడం జరిగింది. వివరాలలోకి వెళితే ఎల్లప్ప, పాపులమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉంది, ఒక కుమారుడు ఆర్మీలో జాబ్ చేస్తున్నాడనీ, ఇంకో కుమారుడు మృతుడు లోకేష్ తమ పొలంలో బోరు వేయడానికి డబ్బులు ఇవ్వాలని తల్లిదండ్రులను అడగగా వారు నిరాకరించడంతో రాత్రి భోజనం చేయకుండా మౌనంగా వెళ్ళి పాత ఇంట్లో ఉరి వేసుకొని మృతిచెందినట్టు మృతుడి తల్లిదండ్రులు తెలిపారు. స్థానిక ఎస్సై లింగన్న సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## అయోధ్య అక్షింతలకు ప్రత్యేకపూజలు

**అమడగూరు, జనవరి 20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు, శ్రీరాముని కరపత్రాలకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన కళాకారులు, భక్తులు గ్రామ వీధుల్లో తిరుగుతూ శ్రీరామనామం జపియిస్తూ ఇంటింటికి అక్షింతలు, కరపత్రాలను అందచేశారు. ఈ నెల 22వతేదీన అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిలో 5 దీపాలు వెలిగించి పండుగలా జరుపుకోవాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాము, చంద్రనాయక్, సర్పంచు షబ్బీర్, ఆంజనేయస్వామి గుడి ధర్మకర్త మురళిస్వామి, భజన సంఘం నాగరాజు, శాంతమ్మ, పుట్టపర్తి నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు గీతాంజలి, భజన కళాకారలు, భక్తులు, పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

